# ప్రజలంతా ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే..

**● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి**




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

భువనగిరి అర్బన్, నవంబర్ 24 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని, వచ్చేది సారు కారు.. కేసీఆర్ సర్కారేనని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. భువనగిరిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ గ్రామంలో అభివృద్ధి కళ్ల ముందే కనిపిస్తుందన్నారు. 60 ఏండ్లలో జరుగని అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో చేసి చూపించిందని వివరించారు. ఎవరెన్ని మాయమాటలు చెప్పినా ప్రజల నమ్మరని, బీఆర్ఎస్ వెంటే ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ వాళ్ల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. భువనగిరి నియోజకవర్గంలో ప్రభుత్వం అందజేసే పథకాలతో పాటు ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి సొంత నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో భువనగిరి పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, నాయకులు కుతాడి సురేశ్ పాల్గొన్నారు.

## ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రభుత్వ విప్ సునీత గెలుపు ఖాయం

**● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్**

ఆలేరు రూరల్, నవంబర్ 24 : ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని కొల్లూరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన సర్పంచ్ కోటగిరి జయమ్మ రాజకీయ స్వార్థంతో బీఆర్ఎస్‌ను విడిచి వెళ్లడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాజకీయ అవకాశవాదులకు ప్రజలే బుద్ధి చెప్తారని తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జనగాం వెంకటపాపిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొరుకొప్పుల కిష్టయ్య, రైతు బంధు సమితి మండల కన్వీనర్ కోటగిరి పాండరి, కోటగిరి ఆంజనేయులు, అయిలి కృష్ణ, దార సురేశ్, గాజుల మల్లికార్జున్ పాల్గొన్నారు.


## పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

**● కలెక్టర్ హనుమంతు కే జెండగే**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కే జెండగే

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 24 : ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే సూచించారు. శుక్రవారం భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి వెన్నెల కళాశాలలో నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. మాస్టర్ ట్రైనర్స్ ద్వారా రెండు విడుతల శిక్షణ నిర్వహించుకోవడం జరిగిందన్నారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు చేయవలసిన విధులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో చెక్ లిస్ట్ ప్రకారం సామగ్రి సరిచూసుకోవాలని, పోలింగ్ టీముతో కలిసి సంబంధిత పోలింగ్ కేంద్రానికి చేరుకున్న తరువాత పరిసరాల పట్ల అవగాహన కలిగిఉండాలని సూచించారు. ఏజెంట్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పోలింగ్ నింబంధనలను తెలియజేయాలన్నారు. అభ్యర్థికి ఒక ఏజెంట్‌ను మాత్రమే అనుమతించాలని, పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపు ఎలాంటి ప్రచారాలు చేయకుండా చూసుకోవాలన్నారు. సమావేశంలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్

## మంత్రి హరీశ్‌రావు రోడ్ షోను విజయవంతం చేయాలి

**● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బూడిద భిక్షమయ్యగౌడ్**

బొమ్మలరామారం, నవంబర్ 24 : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని చీకటిమామిడి గ్రామంలో శనివారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, షెడ్యూల్ గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ రోడ్ షోను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ తెలిపారు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి, ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, పోలగాని వెంకటేశ్‌గౌడ్, గుర్రాల లక్ష్మారెడ్డి, గూదె బాలనర్సింహ, మచ్చ శ్రీనివాస్‌గౌడ్, గొడుగు చంద్రమౌళి, బండి మహేశ్, జూపల్లి భరత్, ఉపేందర్, మైలారం రామకృష్ణ, మన్నె శ్రీధర్, గణేశ్, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

## భిక్షమయ్యగౌడ్‌ను విమర్శించే స్థాయి బీర్ల అయిలయ్యకు లేదు

**● గౌడ సంఘం నాయకులు**

ఆత్మకూరు(ఎం), నవంబర్ 24 : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్‌ను విమర్శించేస్థాయి కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్యకు లేదని గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు గడ్డమీది పాండరిగౌడ్, బీసు చందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గౌడ సంఘం ముఖ్యనాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. భిక్షమయ్యగౌడ్ పెట్టిన రాజకీయభిక్షతో ఎదిగిన బీర్ల అయిలయ్య ఆయననే వ్యక్తిగతంగా విమర్శించడం సరికాదన్నారు. మరోసారి విమర్శిస్తే గ్రామాల్లోకి రాకుండా తరిమికొడతామని హెచ్చరించారు. 27న ఆత్మకూరు(ఎం)లోని పీఏస్ గార్డెన్‌లో గుండాల, ఆత్మకూరు(ఎం), మోటకొండూర్ మండలాల స్థాయి గౌడన్నల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గౌడలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో గౌడ సంఘం నాయకులు బబ్బూరి సుధాకర్, గడ్డం దశరథగౌడ్, రాజేందర్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, కృష్ణంరాజుగౌడ్, రాందాసుగౌడ్, బాలరాజుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



మోటకొండూర్ : చందేపల్లిలో కారు గుర్తు చూపి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఆత్మకూరు(ఎం) : పోతిరెడ్డిపల్లిలో బీఆర్ఎస్ ప్రచార ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్ మాధవి, నాయకులు, కార్యకర్తలు



ఆలేరు రూరల్ : కొలనుపాకలో ప్రచారం నిర్వహిస్తున్న మదర్ డెయిరీ డైరెక్టర్ సోమిరెడ్డి

## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నూతన మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. గొంగిడి సునీతను గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలకు వివరించారు.



తుర్కపల్లి : నాగాయపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు




రాజాపేట : రేణికుంటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బాలు



ఆత్మకూరు(ఎం)లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తుర్కపల్లి : కొండాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బొమ్మలరామారం : చీకటిమామిడిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు